


# పరీక్షలౌతున్నాయ్...

జి.వి.సాయికుమారి

కాలేజి ముందున్న హోటల్లోకి అడుగు పెట్టిన విశ్వనాథాన్ని చూసి చూడటంతోనే ఆ ప్రొప్రయిటర్ ముఖం వికసించింది.

"విశ్వంగారా. దయచేయండి...దయచేయండి ఎప్పుడు రావటం? ఏమిటి కథ?... ఒరేయ్ రంగా... పెసర...ఒకటి...స్పెషల్" అని లోపలికి కేకవేసి మళ్ళీ విశ్వం వైపు తిరిగి, "కూర్చోండి ...నుంచునే వున్నారు." అంటూ ఆహ్వానించేడు

విశ్వం ఎడంచెయ్యి స్టైల్‌గా కొంచెం ప్రక్కకి తిప్పి వాచీ చూసుకుని, 'నిన్న సాయంత్రం వచ్చేనోయ్...నేను కాలేజీ వదిలి పోయినా నువ్వు మర్యాదలు మర్చిపోవన్నమాట .. వెరీగుడ్... ఎల్లా వున్నది వ్యాపారం?" అంటూ కుశ్చీలో కూలబడ్డాడు.

"ఆ...ఏం వ్యాపారంలెద్దురూ... డల్‌గా వుంది...మీరు వెళ్ళిపోయారు" నా వ్యాపారం పడిపోయిందంటే నమ్మండి...

"జోకులెయ్యటం మానలేదు. నా ఒక్కడితోనే సాగుతుందటయ్యా నీ వ్యాపారం? ఇంతమంది వుండగా...." విశ్వం మాటల మధ్యలో అందుకున్నాడు ప్రొప్రయిటర్.

"అంతమాట అనకండి...ఆ రోజులేవేరు పదిగంటలకే కాలేజీ మొదలు అంటే తొమ్మిదింటికే మీరు. మీ స్నేహితుల్తో ఈ హోటల్ కిటకిటలాడిపోయేది. గుర్తులేదా సార్? ఇదికూడా జోకేనంటారా?... ఫస్ట్‌బెల్ వినిపించేంతవరకూ ఈ హోటల్ తగలాయి. మనలో మనమాటసార్ మైకు కూడా సరదాగానే వుందా? ఎంత మంచి రోజులండివి. మూడు మాటల నండవే అమ్మాయిలూ... వాళ్ళ నాట్యాలూ ... ఇప్పుడూ వున్నాయి ఏడి సరదాలు... ఒక గోలా లేదు. పాటలేదు. అ సమానం చదువుల్లో మస్తీలే. ఇక హోటల్ సంగతేచెప్పేరు. దినదిన గండంగా వుంది. అంతెందుకు. గంటకొట్టే నాటాయింగ చేపలు దప్పడివేమో... అప్పారాలు అద్దినట్లు గుంటూ పాడూను. వెళ్ళిపోయాయి విశ్వంగారూ. ఆ రోజులు వెళ్ళిపోయినయి.

ఇప్పుడు మీలాటి వాళ్ళు ఎక్కడేడ్చారండీ! ఎవడి గొడవ వాడిది. రూంకి తాళంవేసి అక్కడ తలొంచుకున్నవాడు మళ్ళీ క్లాసులోనే తలెత్తేది... మళ్ళీ ఎప్పుడింటికిపోయి పుస్తకాల మీద పడదామనే ధ్యాసేగాని... ఒక్కడికి కులాసాగా గడుపుదాం అన్న ధోరణే లేదుబ్బా..." అంటూ తన వ్యాపారాన్ని నిట్టూర్పులతో ముగించేడు ప్రొప్రయిటర్.

విశ్వం అలనాటి తన ప్రతిభకి తనే మురిసిపోయాడు? తను కాలేజీ వదిలి నిండా సంవత్సరం కాలేదు... అప్పుడే ఎంత మార్పు! అడపా తడపా ఊళ్ళోకి వచ్చినప్పుడు కాలేజీని పరామర్శించి వెళ్ళుతూనే వున్నాడే!" అనుకుని ఆశ్చర్యంలో మునిగి పోయినట్లు పోజు యిచ్చేడు విశ్వం,

"టిఫెన్ తీసుకోండి...సెకెండ్ స్పెషల్ చేయించేను పెసరట్టు."

"రాజాధిరాజా ... రాజమార్తాండ ... శ్రీ శ్రీ శ్రీ విశ్వంగారు వేంచేసేరురోయ్ అని తెలిసివచ్చేనేం" అంటూ రామూర్తి, సుందరం, ఇంకో పదిమంది మిత్రులతో కలిసి బిలబిలమంటూ హోటల్లోకి వచ్చేసేరు.

"కూర్చోండి కూర్చోండి...ఒరేయ్ రంగా... వీళ్ళందరికి కూడ ఏంగావాలో చూడు."

మధ్యాహ్నం కాలేజి వదిలిపెట్టేసేరు. గుంపులు గుంపులుగా అమ్మాయిలు వాళ్ళ వెనుక, ముందు సైకిళ్ళమీద కొందరూ, నడుస్తూ మరికొందరు వస్తున్నారు. అమ్మాయిల్ని చూడగానే విశ్వం లేచి గుమ్మం మీదొక కాలుపెట్టి చేతులు ముడుచుకుని సినిమాలో హీరోలా పోజిచ్చి నుంచున్నాడు.

అమ్మాయి ఎవ్వరికీ ఇంతమంది అబ్బాయిల మధ్యనుంచి వెళుతున్నామనే జంకు, గొంతు లేనట్లున్నది తలెత్తి ప్రపంచంలో తనకేదీ ఎదురు లేనట్లు కబుర్లు చెప్పుకుంటూ నవ్వుతూ తుళ్ళుతూ వెళ్ళుతున్నారు.

ఎవ్వారికి ఏలాటి ఆశ్చర్యంవేసి అంతమార్పుకి కారణం ఏమిటన్నట్లు ప్రశ్నార్థకంగా సుందరం వంక చూసేడు.

"ఏం చెయ్యం బ్రదర్...నువ్వు కాలేజీ వదిలి వెళ్ళిన దగ్గరనుంచి, తలతే ఇంతై పోయింది. ఎవ్వరిని లెక్కచేయటంలేదు... నువ్వున్నప్పుడు వీళ్ళకి తలెత్తే ధైర్యం వుండేదా? ఏమిటోరా విశ్వం...తలుచుకుంటే గుండెతరుక్కుపోతున్నది. ఆ రోజుల్లో-అంటే కిందటేడు మనం కళ్ళబడగానే గుమ్మ పిట్టల్లా భయంతో ముడుచుకుపోయే ఈ ఆడవాళ్ళు ఇప్పుడు ఎవ్వరినీ లెక్కచేయనట్లు పులి పిల్లలా అయిపోయారు. అపునరోజు పోలిక

బాగోలేదుగదూ! అసలు ఆ కళ, ఆ రాజసం, ఆ దర్జా మొత్తం అన్నీ సీతొనే పోయాయి..." తలుచుకుని, తలుచుకుని బాధపడి పోసాగేడు సుందరం.

"ఛీ...ఛీ మీరంతా ఇంత దద్దమ్మలై పోతారని నేను కలలో కూడా అనుకోలేదు. నాలుగేళ్ళ మన ఏలుబడిలోవున్న ఈ కాలేజీ ఒక్క సంవత్సరంలో ఎంత మారిపోయింది. ఛీ! ఇంత ఏడుపెందుకు సిగ్గు లేకుండా! పదండి ... అప్పుడే అత్తారింటికి వెళ్ళిన వాళ్లు తిరిగి మళ్ళీ కాలేజీకి వచ్చేస్తున్నారనుకుంటాను. ఆ ఏడుపేదో గేటుదగ్గరే కలసికట్టుగా ఏడుద్దురుగాని పదండి నాతో— అంటూ గబగబా మెట్లు దిగి కాలేజి మెయిన్‌గేటు దగ్గరకి నడిచేడు విశ్వం... అతన్ని అనుసరించింది మిగిలిన పటాలం.

ఎదురుగా వున్న విశ్వాన్ని, అతని మిత్రుల్ని చూడగానే నవ్వుకుంటూ వస్తున్న ఫైనలియర్ అమ్మాయిల నోళ్ళు తెరిచినవి తెరిచినట్లే వుండి పోయినయి.

"ఇంకా వాగుడు ఆపు — ఎదురుగా రాక్షసుడున్నాడు జాగ్రత్త" అని మనసులో అనుకొని హెచ్చరిస్తున్నట్లుగా సీత చేతిమీద ఒక్క దెబ్బ వేసింది రాధ.

"ఏమిటే అంత గట్టిగా కొట్టేవు..." అన్నది సీత అయోమయంగా.

"అదిగో... ఆ నోరే కొంచెం తగ్గించమని.. తెలిసిందా? ఏమిటే! ఇంకా చూడవేమన్నమాట.. ఎదురుగా చూడు...వచ్చేడు రాక్షసుడు. మొన్నెప్పుడో వచ్చిపోయాడు. అప్పుడే వళ్ళు ఏదో కొంచెం బాగై పోయినట్లు వచ్చాడు." సీత మిగిలినవాళ్ళతో గుసగుసలాడింది.

"అవునే మేం చూడనేలేదు.. మొహం చూడు మొహం, గొర్రెపోతల్లే, వెధవ పిరికింపులా పీనుగా".

—"అవునురా సుందరం! ఈ వ్యాఖ్య పాండిత్యాలు వ్యరథ కే పెంటుతున్నారేమిటి... ఇదిగో అమ్మాయ్‌... సీతా! కొంచెం మొహం తుడుచుకో తల్లీ!"

"ఏడిచావు... నీకెందుకోయ్ బోడి..." సీత గొణుక్కున్నది. తలవంచుకుని పైకనే ధైర్యం లేక.

"ఏయ్...ఏమిటాబూతు ... భస్మం చేస్తావా! ఏమిటి? కాస్త చూపించు...ఒరేయ్ పోట్లకొట్టు వస్తుందిరోయ్."

గేటుముందు లోపలికి అడుగు పెడుతున్న ప్రతి పిల్లని ఏదొక మారుపేరుతో పిలవసాగేడు విశ్వం. అతని ప్రతిభకి మురిసి ముక్కలై పొట్ట చెక్కలై పోయేట్లు నవ్వసాగేరు అతని బృందం.

"భోంచేసి మూడ్రోజులైనట్లు ఏం నవ్వురా అది! గట్టిగా నవ్వండి వెధవల్లారా...సాయంత్రం కాఫీ పోయిస్తాను" అంటూ ఎంకరేజ్ చేసేడు విశ్వం.

* * *

"అమ్మా...మావయ్య దగ్గరనుండి ఉత్తరం వచ్చింది. ఉమ వస్తుందట, పరీక్షలు రాయటానికి.." నీకు శెలవలైనక ఈ నాలుగురోజులు కొంచెం జాగ్రత్తగా పరీక్షలకి తీసుకువెళ్ళు." అని నాకు హైదరాబాదు రాసేడు." అన్నాడు విశ్వం తల్లితో.

"ఓహో, ఉదా సంగతి! ఉమాదేవిగారు పరీక్షలకి వెంచేస్తున్నారని తెలిసి తమరు హైదరాబాదునుండి రెక్కలు కట్టుకు వచ్చేరన్నమాట... మరి నెల వల అందులో ఇలాగే ఉండిపోతారో అన్నయ్యా" హాస్యమాడింది చెల్లెలు.

... తలవంచుకు ... సంగతి మాట ... అని ... ంది.

"అన్నా ...దానికి మనమే ...మామయ్య నిజంగా కలవరి. హైదరాబాదులో స్టూడెంట్లు స్ట్రయిక్ చేస్తున్నారు" విశ్వం ... నవ్వబోయాడు తనెందుకు వచ్చిందీ.

"అన్నయ్యా! నన్ను ... ఇదే ఇంకోసారయితే ఇక్కడికి వచ్చేవాడివేమిటి ... స్ట్రయిక్ నాలుగు రోజులూ హైదరాబాదు రోడ్లు సర్వే చేసేవాడివి."

"ఇంక ప్లాను కోపే కలు...ఒరేయ్ విశ్వం..

ఓ చోట ఓ మంత్రిగారికి ఘన సన్మానం జరుగుతూంది. అందుకు ఏదోగొప్ప సెలూన్‌కి రిబ్బన్ కత్తిరించడానికి వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని సన్మానసభ ఏర్పాటయింది.

ఒక ఉపన్యాసకుడు లేచి....

"చైనాలో ఓ పాత ఆచారం వుంది. బిడ్డ పుట్టగానే ఆ బిడ్డ మేధావి కావాలనుకుంటే తల్లిదండ్రులు అతని నుదురు ముద్దుపెట్టుకుంటారు. ఉపన్యాసకులు కావాలనుకుంటే అతని నోరు ముద్దుపెట్టుకుంటారు, గాయకుడు కావాలనుకుంటే అతని గొంతు ముద్దుపెట్టుకుంటారు. యిలా యిలా యిలా .... అప్పట్లో దిగ్గజులైన మన మంత్రిగారి తల్లిదండ్రులు ఎంచేశారో మనకైతే తెలియదు ...

"ఎందుకూ పనికిరాడని వదిలేసి వుంటారు" సభికుల్లోంచి ఒకరు రకీన చెప్పారు.

అయిమాత్రం తప్పేమున్నదనిరా, ఎలాగయినా ఉమ నీ ... భార్య. దానికోసం వచేవు. అ... ంటె ... పోయేదానికి దిగ ఎందుకు ...?" మెత్తమెత్తగా అంటించింది తల్లి.

విశ్వం ఉక్కిరిబిక్కిరైపోయి దొంగిలా తలవంచుకుని లోపలికి వెళ్ళిపోతుంటూ అక్కడినుండి వెళ్ళిపోయాడు.

ఉమ పేరు తలచుకుంటేనే విశ్వం మనస్సు గాలిలో తేలిపోతున్నది. ఆలోచనలు ఎక్కడెక్కడికో వెళ్ళిపోతాయి.

వచ్చే సంవత్సరంతో తనకీ చదువు పూర్తి ఎయిపోతే ఇంక తామిద్దరికి ఏ అడ్డూ వుండదు హాయిగా మంటూ పెళ్ళి జరిగిపోతుంది. ఉమ చిన్నప్పుడు చాలా సంవత్సరాలకి తమింటికి వస్తున్నది. పరీక్షలు అయిపోగానే పిలాగైనా ఉమతో కలసి ... తిరగాలి.." అని ఏవేవో వూహించుకుంటూ ఉమ వచ్చే రోజుకోసం ఎదురు చూడసాగాడు.

* * *

హైదరాబాద్ బస్సు వచ్చి స్టాండ్‌లో ఆగగానే హడావుడిగా వెళ్ళేడు బస్సుదగ్గిరికి.

"బావా...బావా... ఇక్కడ ... ఇటు" ఉమ కిటికీలోనుండి చూస్తూ చెయ్యి వూపుతూ పిలిచింది.

ఉమని చూడగానే విశ్వం ముఖం వికసించి, పెదాలమీద చక్కటి నవ్వు వెలిగిపోయింది.

"ఉమ...దిగు..దిగు." అన్నాడు కంగారుగా.

"వచ్చినదాన్ని దిగకుండానే వుంటానా బావా?" అన్నట్లు నవ్వింది ఉమ.

అమె అందరూ దిగిన తరువాత మెల్లగా దిగి సూట్‌కేసు అతని కందించింది.

"ఒక్కదానివే వచ్చేవా?" అన్నాడు బస్సులోనుంచి ఇంకా ఎవరైనా దిగుతారేమోనన్నట్లు లోపలికి చూస్తూ.

"ఎవరు రాలేదు... నేనే వచ్చేను..."

"ఒక్కదానివే" మళ్ళా ఆశ్చర్యంగా అడిగేడతను.

"ఊ... ఒక్కదాన్నే... ఏమిటి బావా అంత చిత్రంగా చూస్తావు. నేను పల్లెటూరి అమ్మాయిని కాదు. హైదరాబాద్‌లో పుట్టి హైదరాబాద్‌లో పెరిగేను. తెలుగా నాకేం భయం? అక్కడ ఎక్కేను. ఇక్కడ దిగేను." చేతులు తిప్పుతూ కబుర్లు చెప్తున్నది ఉమ.

"సరే... సరే... కబుర్లు చాలుగాని ... ఇంకేమైనా సామానున్నదా? ఈ సూట్‌కేసొక్కటేనా?"

"బెడ్డింగ్ పైనవున్నది. దింపు."

"ఏమిటి నేను దించనా" అన్నాడు చిన్నబోయి.

"లేకపోతే నీ కెందుకింత శ్రద్ధ. కూలీని పిలువ దించుతాడు..." అన్నది ఉమ నవ్వేస్తూ.

"దెబ్బతీసింది" అనుకున్నాడతను.

— సామానంతా రిక్షాలో పెట్టించి విశ్వం ఎక్కి కూర్చున్నాడు.

"ఊ .. ఎక్కు... ఎక్కు."

ఉమ సంశయిస్తూ నిలుచుండిపోయింది.

"కబుర్లు చెప్తేస్తావుగా ... అంతదాన్ని.. ఇంతదాన్ని అని. నా ప్రక్క కూర్చోవటానికే సంశయిస్తున్నావు. రేపు కాబోయే మొగుడ్నికూడాను.." కొంటెగా నవ్వేడతను.

గబుక్కున ఎక్కి అతని ప్రక్కన కూర్చున్నది ఉమ ముఖం ఎర్రగా చేసుకుని. రిక్షా కదిలింది.

"కోపం.. వచ్చిందా? వచ్చేవుంటుంది. మరి ఎన్ని కబుర్లు అంటే నాకెలా వుంటుంది."

"నాకేం కోపం? నాకెవరిమీద కోపం లేదు."

"మరి మాట్లాడవేం."

"ఏంమాట్లాడనూ?"

ఇప్పటివరకు దమదమలాడిన అమ్మాయి పెళ్ళి మాట ఎత్తగానే మూగబోతేదాన్ని నిగంటూయిలా వుంది.

"బావా, నువ్వింకా మాట్లాడేవంటే రిక్షాలో నుండి దూకేస్తాను."

"అమ్మమ్మా... అంతపనిమాత్రం చెయ్యొద్దు. నువ్వంత కష్టపడితే నేను చూసి సహించగలనా?"

అతని ముఖం చూసేసరికి నవ్వు వచ్చేసింది

ఉమకి. విశ్వంకూడ నవ్వేసేడు.

* * *

"ఉమా, తొందరగా తెములు ... పరీక్షకి టైం అయిపోతున్నది. కాలేజీకి వెళ్ళి ఇంకా రూం అదీ వెతుక్కోవాలి గదా !"

"అదేమిటి బావా, 'నేను చదివిన కాలేజీ ... అందులో ఎక్కడైనా ఫర్వాలేదు ... నాకు బాగా తెలుసు అదీ...ఇదీ' అని ఇప్పటివరకు తెగకోతలు కోసేవుగా !"

"కోతలేమిటి, నీ తలకాయ ... ఎంత కాలేజీ తెలిస్తే మాత్రం పరీక్షకి ఆలస్యంగా వెళ్ళతావా? కబుర్లు కట్టిపెట్టి త్వరగా తెములు."

విశ్వానికి ఉమ పరీక్ష రాస్తున్నట్లు లేదు. తనే ఏదో మహాసముద్రాన్ని ఈదుతున్నట్లు తెగకంగారు పడిపోతున్నాడు. ఆమెను కంగారు పెట్టేస్తున్నాడు.

రిక్షా విసురుగా కాలేజీవైపు పరుగెడుతున్నది. పరీక్షలకి వెళ్ళుతున్నవాళ్ళతో ... కాలేజీ పిల్లలతో మెయిన్ గేటు ముందంతా కిటకిటలాడి పోతున్నది. కదలటానికికూడ స్థలంలేక రిక్షా కొంచెంవేపక్కడే ఆగిపోయింది.

"ఏడింకా వూళ్ళోనే తగలడ్డా డేమిటి?" అమ్మాయిల గుంపొకటి విశ్వం రిక్షాలోకి చూస్తూ మాట్లాడుకోసాగేరు.

"పేరుకి మాత్రం ఎక్కడో చదువుతున్నాడు గాని. వాడి జీవితం అంతా ఈ కాలేజీ గుమ్మం లోనే గడిచి పోయేట్లున్నది..."

"పెద్దవ బాడీగార్డు ఉద్యోగం ఏదుమా ..."

"బావా...వాళ్ళు తిట్టుకుంటున్నది ఎవరిని ?"

"తీరుబడిగా అడిగి తెలుసుకుందాం. అయినా పరీక్షలు రాసే దానివి. చెత్త వినకూడదు నువ్వు."

అన్నా డతను ఖంగారుగా, కొంచెం బాధగా.

"ఎవరు ఈ సుందరాంగి. వీడి జాతకం తెలీక రిక్షా ఎక్కి ప్రక్కన కూర్చుంది."

"రిక్షాలు కూడ ఎక్కిస్తున్నాడు. ఈ దుర్మార్గం ఏ నాడు బద్దలవుతుందో గాని ..." మళ్ళీ మరో అమ్మాయిల గుంపు రిక్షాని దాటుకుంటు పోయింది.

"బావా...ఇన్ని శాపాలు ఎవరికి ?"

"ఏమిటి ఉమ నీ సోది...వాళ్ళేదో వాగుతుంటే నన్ను తాత్పర్యం చెప్పమంటే ఎల్లా?" అని ఉమ మీద విసుక్కున్నాడు.

ఉమకి ఆ కాసేపట్లోనే విశ్వానికి ఆవూర్లో అతనికిగల పరువూ, ప్రతిష్ఠలు ఎంత గొప్పవో అర్థం చేసుకుని ముభావంగా వుండిపోయింది.

* * * * *

ప్రొద్దున్న పరీక్ష అయిపోయింది. 'ఫరవాలేదు బాగానే రాసేను' అనుకున్నది ఉమ. పరీక్షలవగానే విశ్వం వచ్చి ఆమెకు కాఫీ - టిఫెన్ తెచ్చిపెట్టి, మధ్యాహ్నం పరీక్షకి చదువుకొమ్మని చెప్పి వెళ్ళిపోయాడు.

అతను వెళ్ళిపోయినతరువాత పుస్తకాలు తెరచి చుట్టూచూసింది. అన్ని క్రొత్త ముఖాలే. ఉమ ప్రక్కమ్మాయి మెల్లగా ఉమని పలుకరించింది.

"ఏ వూరునుండి వచ్చేరు" అంటూ.

"హైద్రాబాద్‌నుండి...మీరు?" అని అడిగింది ఉమ.

"మాది ఈ వూరే. ఇక్కడ మీ బంధువులున్నారా ?"

"ఆ ; మా అత్తయ్య వాళ్ళున్నారు."

"ప్రొద్దున్న విశ్వం మీతో కలసి వస్తుంటే చూసేను...అతనేమవుతాడు మీకు ?"

"బావ..." అంది ఉమ సిగ్గుగా.

"బావ...పాపం ఎంత కష్టం"

"ఎవరికి, నాకా ? బావకా ?"

"మీ బావకేం విశేషం...కష్టం మీకే..అవును ...మీ బావ గురించి మీకేం తెలీదు లాగుంది."

"అంతగా తెలుసుకోవలసిందేమయినావుందా?"

"ఏమీ అనుకోనంటే చెబుతాను."

"చెప్పండి"

"అంతే సరిపోదు...నేను చెప్పినవి మళ్ళీ మీ బావతో అననని హామీ యిచ్చి ప్రామిస్ చేస్తేనే చెపుతాను."

"ప్రామిస్...చెప్పండి..."

"అఫ్‌కోర్స్... మీ బావగురించి నేనొక్కదాన్నే కాదు...ఇక్కడున్న ఆడపిల్లలెవరైనా మంచి చెప్పరు. అతను త్త రౌడీ ,"

"ఏవండీ..."

పాపం. మీరు మంచి వాళ్ళలా వున్నారు. ఏం చేస్తాం. విజాన్ని దాచి ప్రయోజనం లేదు. పూర్వం కథల్లో దుర్మార్గుడైన సేనాని రాక ఆడపిల్లలెంత కలవర పరచేదో గుర్తుంటే మీ బావ గురించి చెప్పే అవస్థ నాకు తప్పుతుంది."

ఉమ చలించింది. తలొంచుకు నేలమీద గీతలు గీస్తున్నది. చివరికి 'బావ' అనిమాత్రం స్పష్టంగా రాసింది. అది చూసిన ఎదుటిఅమ్మాయి సౌమ్యంగా అనేసింది.

"క్షమించండి. మీ మనస్సు నొప్పించేను కాబోలు. అదిగో ఫస్టుబెల్...పరీక్షకి టైమైంది లేవండి."

* * *

"ఉమా ! రిక్షా మాట్లాడే వుంచేను .రా. ఎక్కు" అన్నాడు విశ్వం రిక్షాలో కూర్చునే.

కాలేజీ గేటుముందు స్టూడెంట్సుతో కిటకిటలాడి పోతున్నది. వాళ్ళందరికీ ఉమ తనకాబోయే భార్యని తెలియాలని అతని తాపత్రయం. అందుకే అందరికీ వినబడేలా ఆమెను పిలిచి రిక్షా ఎక్కమన్నాడు.

"నే రాను ..నువ్వెళ్ళు బావా" అన్నది ఉమ విసురుగా.

చాచి ముఖంమీద కొట్టినట్లయింది విశ్వానికి. ఆమె మాటలు ఎవరైనా విన్నారేమోనని చుట్టూ ఒకసారి చూసేడు. అంతా తననే గమనిస్తున్నట్లు అతని కళ్ళకక్కనిపించింది.

"ఏమిటిది ఉమా ? ..ఇంతమందిలో వెంకితనమా ? నాన్‌సెన్స్...తొరగా ఎక్కు..ఎవరైనా చూస్తే బావుండదు.

"ప్లీజ్ బావా ... నేరాను ... నువ్వెళ్ళిపో" అంటూ విసవిస నడుస్తూ అతని రిక్షాని దాటి ముందుకివెళ్ళిపోయింది అంతమందిలోను తలతీసేసినంత పనయింది విశ్వానికి. ఎవరో కిసుక్కున నవ్వేరు. అది తనవిచూసేనని విశ్వానికి అనిపించింది. వెంటనే రిక్షాదిగి డబ్బులిచ్చి పంపేసేడు కోపంగా.

* * *

"ఛీ...ఛీ...ఉమ ఇట్లా చేస్తుందనుకోలేదమ్మా అంత మందిలో నన్నెంత అవమానం చేసిందో తెలుసా? కారణం ఏమిటో చెప్పకుండా నా రిక్షాలో రానంటూ రానవేసింది. ఇంటికొచ్చిన తరువా



తయినా నీకేమయినా చెప్పిందమ్మా"

అతని కోపానికి కారణంఏమిటో అర్థంకాలేదు విశ్వంతల్లికి. ప్రొద్దున్న ఇద్దరు బాగానే కలిసి వెళ్ళారు. సాయంత్రం ఉమ ఒక్కర్తె ఇంటికి వచ్చేసింది. వచ్చిన తరువాతకూడ ఆమెతో ఏం చెప్పలేదు. మామూలుగా గదిలో కూర్చుని చదువుకుంటున్నది. ఏమయిందో ఏమిటో! వీళ్ళిద్దరి గొడవ ఆమెకి బొత్తిగా బోధపడలేదు.

"ఉమా! ఇట్లా రామ్మా...ఏమిటి వీడి గొడవ" అన్నది.

ఉమ నవ్వుతూ గుమ్మంలోనుంచుని "ఏంలేదత్తయ్యా...వాళ్ళందరిముందు బావతో రిక్షాలో రావటానికి సిగ్గన్పించి రాలేదు. దానికింత గొడవ చేస్తున్నాడు బావ. బావా! భోంచేసి ఒకసారి ఇలా వస్తావూ... ఒక లెసన్ చెప్పాలి."

ఉమ మాటలతో విశ్వంకోపం చల్లారిపోయింది. "నిజమే! సిగ్గుపడింది కాబోలు. ఆడపిల్లకదూ" అనుకున్నాడు.

భోంచేసి హుషారుగా ఉమ దగ్గరకి వెళ్ళి—

"ఊ...తొరగాచెప్పు ఏం కావాలో...ఇంత వరకు చదువుకుంటావుంటే రేపేం రాస్తావూ?"

"కూర్చో బావా... నా పరీక్షలసంగతి దేవుడి కొదిలిపెట్టు. ఈ రోజు నీ గురించి మాత్రం చాల ఎక్కువగా తెలుసుకున్నాను."

విశ్వం లోలోపల భయపడుతూ అన్నాడు—

"ఏమిటో చెప్పు."

"చెపుతాను. ముందు నే నడిగినదానికి సమాధానం చెప్పు."

"లెసన్ గావాలన్నావుగదా. నా గురించి ప్రశ్నలు పరీక్షలు ముగిసిన తరువాత అడగరాదూ."

"అదేమిటి బావా, ప్రశ్నలెప్పుడూ పరీక్షించుమంటే."

"నీ చాదస్తం సీదాగాని ..మాట వినిపించుకోవు. ఆల్ రైట్. అడుగు."

"పెళ్ళనేది నూరేళ్ళపంట".

"మంచిదే. ఎప్పటినుంచో వింటున్నాను."

"నూరేళ్ళ పంటని గాలికొదిలేసి వాళ్ళెవరూ సుఖంగా బ్రతకలేరు."

"అవును ఉమా, ఏదైనా పెద్దబాలశిక్ష రాస్తున్నావా, ఏమిటి కథ?"

"ఉదాహరణకి ఈ ఉమనే తీసుకో. ఉమకి ఎప్పుడోఒకప్పుడు పెళ్ళి జరిగి తీరుతుంది."

"ఎప్పుడోఏమిటి... గట్టిగా సంవత్సరం గడిస్తే..."

"కాబోయే భర్తని ఉమ అందంగా ఊహించుకుంటుంది తప్పుకాదుకదా"?

ఊహించుకోవటం ఎందుకు... నీ ఎదుటే ఉన్నాముగా."

"విగ్రహమైతే వున్నావుగాని.. నీ అర్హతలేమిటో పూర్తిగా తెలియాలిగా?"

"నువ్వొచ్చేపుడు మామయ్య ఏమైనా ఉపదేశించేదా? పెద్దవాడు పాపం... ఏంచేస్తాం... అర్హతలు చెప్పనా?"

"నువ్వు నిశ్చింతగా చెప్పే అర్హతలు కూడా తెలుసు. సిగ్గుపడి చెప్పలేని అర్హతలే కావాలి నాకు."

"ఉమా!"

"అరవకు బావా! అత్తయ్యవింటే నవ్వుల పాలవుతావు ఉదయం నీతోపాటు నేను రిక్షాలో వచ్చేను. మన రిక్షావెనుక నీ సరదాలకి భయపడే ఆడపిల్లలు నీ పైనదుమ్మెత్తి పోసేరు. నిన్ను కాదన్నట్లు చాలా సులువుగా తప్పించుకోవటానికి ప్రయత్నించేవ్. ఆ తరువాత నీ నిజస్వరూపం తెలుసుకొని బాధపడ్డాను. అవునుబావా! ఆడపిల్లలు నిన్నుదుమ్మెత్తి పోస్తుంటే నీకవి మల్లెపూలలాతగులుతూంటాయా! ఇలా ఆడపిల్లన్ని అల్లరిచేయడం తమాషాక్రింద. అతిచిన్న విషయంక్రింద భావిస్తున్నావేమోగాని... ఆ "ఉసురు" మనిషిని దారుణంగా హింసించగలదు.

నేను నిన్ను మనోహరంగా వూహించుకున్నానే తప్పించి ఇందరి ఆడపిల్లలపాలిటి యముడి వనుకోలేదు. క్షమించు బావా... కటువుగా అంటున్నానేమో .. మన పెళ్ళికి తొందరలేదు.నాకు నవ్వుని ఈ అల్లరికి నువ్వు దూరంగా వున్ననాడు తప్పకుండా పెళ్ళిచేసుకుందాం, సరేనా?"

విశ్వం కంగారుపడ్డాడు. ఉమ మనసులో

oooooooooooooooooooooooooo

"మనవాడు పెద్దవాడైతే ఏ పెద్దమంత్రో అయిపోకాడే" అన్నాడు భర్త

"ఏం చూచి అనుకుంటున్నారేం" అన్నది భార్య.

"ఈ వయస్సులోనే వీడు యిన్నికోతలు, వాగ్దానాలూ, అబద్ధాలు, చెప్పిందిచెయ్యకపోవటం. చేసేది పాడుచెయ్యటం .... యివి చాలవూ యింకేంకావాలి?" అన్నాడు భర్త

oooooooooooooooooooooooooo

ఇంత తీవ్రమైన క్షోభ దాగివున్నట్టు తెలుసుకున్న క్షణాన్నే అతను చలించిపోయేడు.

"క్షమించు ఉమా! నీ మనస్సు బాధపడినందుకు విచారిస్తున్నాను. తోటి వయసువాళ్ళని అల్లరిగా మార్చుకున్నాను తప్పించి... నేను ప్రత్యేకించి దుర్మార్గుడినిమాత్రం కాను. అర్థంచేసుకుంటే ధన్యుడిని."

ఆ మాటలకి ఉమ పకపక నవ్వేసింది విశ్వం ఉలిక్కిపడ్డాడు."

"నీ మంచితనం నాకు తెలుసు బావ. తతిమా ఆడపిల్లలకెలా తెలుస్తుంది చెప్పు. అంతగా తోచనప్పుడు నన్ను అల్లరి చేయటం అలవాటుచేసుకో. తలొంచుకుపోయే సుబ్బలక్ష్మి కానుగదా నేను" అన్నది ఉమ

విశ్వం లేచినుంచున్నాడు. కొంచెం మందస్థాయిలో అడిగేడు: "ఏదో లెసనుందన్నావ్?"

"అయిపోయిందిగా."

విశ్వం ఉమ వైపు కొరకొరా చూడటం ప్రారంభించేడు. అప్పుడే ఆ గదిలోకి కమల కాఫీతో ప్రవేశించటం మూలంగా. కథ అక్కడితో ఆగిపోయింది. ★

# చలోక్తులు

కొందరు ఛాందసులు లేక చాదసులు ఏదైనా పొరుగూరువెళ్తే అక్కడ ఏ ఆహారం తీసుకోరు. తిండిలేకపోతే ఉండవచ్చుకాని నీళ్ళులేకపోతే కష్టంకదా! అందుకనే మరచెంబుతో నీళ్ళు పట్టుకువెళ్తారు ఎంత దూరమైనా సరే.

అలాంటి వారిపై ఆరుద్ర విసిరినఛలోక్తి "వాళ్ళకి ఎక్కడికి వెళ్ళినా నీళ్ళుకూడాపుట్టవు. అందుకే మరచెంబులో పట్టుకు పోతుంటారు."

* * *

"సామాన్యంగా ఏ భాషలోనయినా అనువాదాలు, స్వేచ్ఛానువాదాలు వుంటాయి. మన తెలుగులో మాత్రం ఎక్కువ యధేచ్ఛానువాదాలే కనబడతాయి."

* * *

## చనుబాల కవులు

శ్రీ ఆరుద్ర ఒక సందర్భంలో మాట్లాడుతూ తెలుగుకావ్యాలలో ఏది తరచిచూసినా ఎక్కువగా శృంగారం కనబడుతుంది. తరచి చూడనక్కరలేదు. ఏ కావ్యం తెరచిచూసినా 'శ్రీ వాణీ స్తన', అనో 'శ్రీ స్తన', అనో 'శ్రీ వక్షోజ' అనో కనబడుతుంది. ఇలా వక్షోజాలను నోటబట్టని కవుల్ని తెలుగులో వేళ్ళమీద లెక్కబెట్టవచ్చు. ఈ రకంగా సాహితీ రంగంలో కొందరు కవులు బాలకవులుగా వట్టి చనుబాల కవులుగా మిగిలి పోయారు.

## అభిమాన పత్రికలు

ఒక పత్రికాధిపతి ఆరుద్రను కలుసుకొని ఆంధ్రుల అభిమానపత్రిక అయిన తమ పత్రికకు రచన పంపమన్నారు. దానిపై ఆరుద్ర సమాధానమిస్తూ ఆంధ్రదేశంలో కొన్ని ఆంధ్రుల 'అభిమానపత్రికలు' ఆంధ్రులు వాటిని కొనరు. చదవరు ఊరికే అభిమానిస్తారు అంతే. కొనటానికి చదవటానికి అభిమాన అడ్డమొస్తుంది కాబోలు అని అన్నాడు.

—"పెన్"